www.prajapaksham.in
# ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
శనివారం | 28 | జూన్ | 2025 పేజీలు : 8

## ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేదోడికి మేలు



**ప్రజాపక్షం/చర్ల :** ఇందిరమ్మ రాజ్యంలో ప్రతీ పేద కుటుంబానికి మేలు చేకూరుతుందని శిశుసంక్షేమశాఖా మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. శుక్రవారం చర్ల మండలంలో పర్యటించిన మంత్రి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కేశవాపురంలో ఏర్పాటు చేసిన ప్రైవేటు పెట్రోల్ బంక్‌ను ఆమె ప్రారంభించారు. అనంతరం లక్ష్మీ కాలనీ పంచాయితీ పరిధిలో నిర్మించిన పంచాయితీ కార్యాలయాన్ని ప్రారంభించారు. రైతువేదిక వద్ద ఏర్పాటు చేసిన ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు హక్కు పత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేదల అభ్యున్నతే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అన్నారు. నిరుపేదల అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌ఏ డా.తెల్లం వెంకట్రావు, ఎంపి బలరామ్ నాయక్, అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# చిత్తుచేస్తున్న మత్తు..!





- మాదకద్రవ్యాల వినియోగంతో భవిష్యత్ అంధకారం
- అలవాటు పడుతున్న మైనర్లు
- జిల్లాలో విచ్చలవిడిగా గంజాయి అమ్మకాలు
- ఏటా వేలాదిమంది బలి
- నిరోధించకుంటే అంతే సంగతి



**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** మత్తు యువతను చిత్తు చేస్తోంది. మత్తుకు అలవాటుపడ్డ వారు వారి మనస్సు, మెదడు వాస్థవ స్థితిని కోల్పోయి విపరీత దోరణులతో ప్రవర్తిస్తున్నారు. దీంతో మత్తులో ఉన్న వారు ఏం చేస్తున్నారో అర్థం కాక వారితో పాటు ఇతరులకు కూడా హాని కలిగించే పరిస్థితులు నేడు అనేకం ఉన్నాయి. స్నేహాలు, కుటుంబ బంధాలు, సంస్కృతి, సంప్రదాయాలను కాడ దెబ్బతీస్తుంది. ఇదే కాకుండా ఇంజెక్టెడ్ డ్రగ్‌ల అలవాటుకూడా జిలాల్లో ఉందనే వాదన అక్కడక్కడా వినిపిస్తోంది. ప్రపంచ మాదక ద్రవ్యాల వినియోగం అక్రమ రవాణా వ్యతిరేక వారోత్సవాలు జిల్లాలో

మిగతా 2లో..

## సమస్యల పరిష్కారమే ధ్యేయం



- మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం
- ఎంఎల్‌ఏ కూనంనేని
- కారెగట్టు సమీపంలో రూ.45 లక్షలతో పంప్ హౌజ్ నిర్మాణానికి శంకుస్థాపన

**ప్రజాపక్షం/పాల్వంచ :** ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కరించడమే తన బాద్యత అని ఎంఎల్‌ఏ కూనంనేని సాంబశివరావు అన్నారు. మండల పరిధి కారెగట్టు సమీపంలో 45 లక్షలతో 90 కేఎల్ పంప్ హౌజ్ నిర్మాణ పనులకు గురువారం రాత్రి శంఖుస్థాపన చేశారు. దీనితో కారెగట్టు, సారెకల్లు గ్రామాలకు శాశ్వత మంచినీటి సమస్యకు చెక్ పడింది. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ...మండలంలో మిషన్ భగీరథ ద్వారా మంచినీటి సమస్యకు పరిష్కారం జరిగిందన్నారు. వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రతి ఒక్కరు వ్యక్తిగతంగానే కాకుండా, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. మలేరియా, టైఫాయిడ్, డెంగూ లాంటి వ్యాధులు ప్రభలక ముందే అధికారులు వెంటనే పారిశుద్ధ్య పనులు చేపట్టాలని, గ్రామాలలో బ్లీచింగ్ ఫౌడర్, దోమల మందులు

మిగతా 2లో..

## వారితో మీరు మాట్లాడుకోండి



- మేము మీ వైపే..
- అనుమతి లేని పాఠశాలల యాజమాన్యాలతో విద్యాశాఖాధికారులు

**ప్రజాపక్షం/ఖమ్మం :** అనుమతి లేని ప్రైవేటు పాఠశాలల విషయంలో అధికారులు చర్యలు తీసుకునేందుకు ఎందుకో ఇబ్బంది పడుతున్నారు. ఆర్థిక సంబంధాలో, మరి ఏ ఇతర కారణాలో కానీ కనీస చర్యలు తీసుకునేందుకు కూడా ప్రయత్నించడం లేదు. నారాయణ యాజమాన్యం పలు చోట్ల అనుమతులు లేకుండా ప్రాథమిక పాఠశాలలను నిర్వహిస్తుంది. ఈ పాఠశాలలకు సంబంధించి విద్యార్థి సంఘాలు ముఖ్యంగా ఏఐఎస్‌ఎఫ్ ఆందోళన తర్వాత తాత్కాలిక అనుమతి ఇచ్చారు. అనేక ఏళ్లుగా అనుమతులు లేకుండానే పాఠశాలలు నిర్వహిస్తున్న పట్టించుకోని విద్యాశాఖ ఏఐఎస్‌ఎఫ్ ఆందోళన తర్వాత యజమాన్యానికి తాత్కాలిక అనుమతులు ఇచ్చింది. అనేక ఏళ్లుగా నిర్వహిస్తున్న పాఠశాలకు తాత్కాలిక అనుమతులు ఏమిటన్న విషయాన్ని పక్కనపెడితే విద్యాశాఖలో పనిచేస్తున్న అధికారులు కొంత మంది పలు ప్రైవేటు విద్యా సంస్థల

మిగతా 2లో..

# చిత్తుచేస్తున్న మత్తు..!





(మొదటిపేజీ తరువాయి)
నిర్వహిస్తున్నారు.

**భవిష్యత్ అంధకారం...**
మాదకద్రవ్యాల వినియోగం వల్ల భవిష్యత్ అంధకార మయంగా మార్చుకుంటున్నారు. ప్రధానంగా యువత వీటికి అధికంగా అలవాటు పడుతున్నారు. కుటుంబ నేపథ్యం కూడా ఇందులో ప్రథమ భూమిక పోషిస్తోంది. 10 నుండి 18 సం.ల మైనర్లు అధికంగా మత్తుకు బానిస లైవుతున్నట్లు తెలుస్తోంది. వీరు క్రమంగా మత్తులేకుంటే ఉండలేక ఆరోగ్యాలను నాశనం చేసుకుంటున్నారు.

**జిల్లాలో విచ్చలవిడిగా గంజాయి...**
జిల్లాలో విచ్చలవిడిగా గంజాయి లభ్యమవుతున్నట్లు తెలుస్తోంది. రాత్రి పూట మారుమూల ప్రాంతాల్లో పెద్ద ఎత్తున మైనర్లు, యువకులు గంజాయి సేవిస్తూ మత్తులో మునిగి తేలుతున్నట్లు తెలుస్తోంది.జిల్లా లోకి గంజాయి సులువుగా రవాణా అయ్యే అవకాశం ఉండటంతో మారుమూల ప్రాంతాల్లో గంజాయి అమ్మకాలు సాగిస్తున్నట్లు తెలుస్తోంది. మరో ప్రక్క మద్యానికి కూడా బానిసలై చిన్న తనంలో జీవితాలు బుగ్గిపాలు చేసుకుంటున్నట్లు అనేక సర్వేలు వెల్లడిస్తున్నాయి. కొకైన్‌తో పాటు జలుబుకు సంబంధించిన టానిక్‌లు కూడా పెద్ద ఎత్తున వాడుతున్నటుల్ తెలుస్తోంది.

**ఏటా వేలాది మంది బలి...**
జిలాల్లో వేలాదిమంది మాదకద్రవ్యాల మత్తుకు పెద్ద ఎత్తున అలవాటు పడుతున్నారు. జిల్లావ్యాప్తంగా సుమారు 5వేల మందికి పైగానా గంజాయి, తదితర మత్తు భారిన పడే వారు ఉన్నట్లు తెలుస్తోంది. వీరిలో 10 నుండి 18 ఏళ్ల వారు అధికంగా ఉంటున్నారు. డ్రగ్స్ కారణంగా అత్మహత్యలు కూడా జరుగుతున్నాయి. మత్తుకు అలవాటైన వారు కుటుంబ సభ్యులపై మానసిక, శారీరక హింసకు పాల్పడుతున్నారు. పిల్లలు చెడు ప్రభావంతో జీవిత లక్ష్యాలను వదులుకుంటున్నారు. వేలాది కుటుంబాలు ఈ విషపు దారిలో మునిగి నాశనమవుతున్నాయి.

**ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం...**
మత్తుపదార్థాలకు అలవాటు పడటం వల్ల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. మానసిక ఆరోగ్యంతో పాటు శారీరక ఆరోగ్యం కూడా క్రమంగా క్షీణించి మరణ దశకు చేరుకుంటున్నారు. రోగనిరోదక శక్తి కోల్పోయి క్రమంగా శరీరంలోని అవయవాలు వాటి ఉనికిని కోల్పోయి అనేక భయంక రోగాల పాలు చేస్తున్నాయి. నాడీ సంబంధిత వ్యాధుల భారిన పడి జ్ఞాపకశక్తిని కోల్పోతున్నారు. మెదడు తాని సహజ ఉనికిని కోల్పోతుంది.

**నిరోదించకుంటే అంతే సంగతి...**
మాదకద్రవ్యాల వినియోగాన్ని నిరోదించకుంటే అంతే సంగతి. ఇందు కోసం జిల్లాలోని ప్రతీ కుటుంబం డ్రగ్స్‌కు వ్యతిరేకంగా యుద్ధం మొదలు పెట్టాలి. మత్తు మందుల ప్రభావం వల్ల కలిగే దుష్ప్రభావాలపై పెద్ద ఎత్తున అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది. స్కూళ్లలో ఇందుకోసం ప్రత్యేకంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. సమీప ప్రాంతాల్లో మత్తుమందు వినియోగించే వారు ఉంటే నిఘా పెట్టాల్సిన అవసరం ఉంది. పోలీసులకు గోప్యంగా సమాచారం ఇవ్వాలి. యాంటీ నార్కోటిక్ టాస్క్ ఫోర్స్ కార్యక్రమాలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది. అక్రమంగా మందులు అమ్మే ఫార్మసీలను నిలదీయాలి. మత్తుబాధితులకు తోడుగా ఉండి వారితో స్నేహంగా మెలుగుతూ వారిని ఆ రొంపిలో నుండి బయటకు తీసుకొచ్చేందుకు కృషి చేయాలి. వారు తిరిగి మామూలు మనుష్యులు అయ్యేలా నూతన పరివర్తన కేంద్రాలకు తరలించి కృషిచేయాలని. ఇలాంటి యుధాన్ని భుజాన ఎత్తుకున్న నాడే మత్తులేని సమాజాన్ని స్థాపించేందుకు వీలవుతుంది.

## సమస్యల పరిష్కారమే ధ్యేయం

(మొదటిపేజీ తరువాయి)
కొట్టించాలని ఆదేశించారు. వైద్యులు గ్రామ, గ్రామాన ఉచిత హెల్త్ క్యాంపులు నిర్వహించి అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి ప్రజలను విష జ్వరాల భారి నుండి కాపాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ కే. విజయ భాస్కర్ రెడ్డి, మిషన్ భగీరథ డిఈ సత్య సాయి, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, మండల, పట్టణ కార్యదర్శులు వీసంశెట్టి పూర్ణచందర్ రావు, అడుసుమిల్లి సాయిబాబ, కాంగ్రెస్ నాయకులు ఎర్రంశెట్టి మధు, ఏఐటియుసి నాయకులు దుగ్గిరాల సుధాకర్, నిమ్మల రాంబాబు, అన్నారపు వెంకటేశ్వర్లు, శనగారపు శ్రీనివాస రావు, కొంగర అప్పారావు, బానోత్ రంజిత్, మాజీ ఎంపిటిసి ఉండ్రాతి రవి,చిల్లా క్రిష్ణ, కుర్రు రమేష్, రామడుగు రామాచారి, లాల్‌పాషా, గురుమూర్తి, ముగితె వెంకట ముత్యం, కోరెం చంద్రశేఖర్, బానోత్ రవి, ఓర్సు సారయ్య, షేక్ ఖాసీం తదితరులు పాల్గొన్నారు.

## వారితో మీరు మాట్లాడుకోండి

(మొదటిపేజీ తరువాయి)
యజమాన్యాలకు సమాచారం ఇస్తున్నారు. మేము మీ జోలికి రాం. మీ పాఠశాల మీ ఇష్టం వచ్చినట్లు నిర్వహించుకోండి కానీ విద్యార్థి సంఘాలు ఆందోళన చేస్తే మాత్రం మాది బాధ్యత కాదంటూ సమాచారమిస్తున్నారు. విద్యార్థి సంఘాలు ఇచ్చిన ప్రతి ఫిర్యాదును ప్రైవేటు పాఠశాలల యజమాన్యాలకు జిల్లా విద్యాశాఖాధికారులే చేరవేస్తున్నారన్న ఆరోపణలు వినపడుతున్నాయి. ఏ ఏ పాఠశాలలకు ఏఏ అనుమతులు లేవో వాటన్నింటిని యజమాన్యాలకు చేరవేస్తున్నారు. ముఖ్యంగా ప్రైవేటు విద్యా సంస్థలు పుస్తకాలు, యూనిఫాం, ఇతర వస్తువుల విషయంలో వ్యాపార మయం చేశాయి. ప్రైవేటు మార్కెట్ కంటే ఎక్కువ మొత్తంలో ధరలు నిర్ణయించి లాభాలే ధ్యేయంగా యజమాన్యాలు నూతన వ్యాపార పంథాను అవలంభించిన పరిస్థితుల్లో ఈ వ్యాపారానికి విద్యాశాఖ నుంచి ప్రత్యక్ష, పరోక్ష సహకారం అందు తుంది. ప్రైవేటు పాఠశాలల నిర్వహణ, మౌలిక వసతులు తదితర అనుమతుల విషయంలో జిల్లా విద్యాశాఖాధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వినపడుతున్నాయి. పెద్ద సంఖ్యలో పాఠశాలలు కనీస వసతులు లేకుండా మరికొన్ని పాఠశాలలు అనుమతులు లేకుండా నిర్వహిస్తున్నా మండల విద్యాశాఖాధికారులు కానీ, జిల్లా విద్యాశాఖాధికారులు కానీ కనీస చర్యలు తీసుకోకపోవడం వెనక ఆర్థిక సంబంధాలేనన్న ఆరోపణలు వినవస్తున్నాయి. ఖమ్మం కార్పోరేషన్ పరిధి లోని గొల్లగూడెం రోడ్డులో ఒక ప్రైవేటు పాఠశాలను బహుళ అంతస్తుల్లో నిర్వహిస్తున్నారు. ఆ పాఠశాలకు ఆట స్థలం కానీ విద్యార్థులకు సంబంధించి రక్షణ చర్యలు కానీ లేవు అయిన ఆ పాఠశాల వైపు ఏ విద్యాశాఖాధికారి కన్నెత్తి చూడక పోగా ఆ పాఠశాల గురించి విద్యార్థి సంఘాలు కానీ ఇతర ప్రజా సంఘాలు కానీ మాట్లాడటం లేదా ఫిర్యాదు చేస్తే ఫిర్యాదు పత్రంతో సహా ఆ పాఠశాలకు జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం నుండి అందజేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. మొత్తంగా జిల్లా విద్యాశాఖ ప్రైవేటుకు దాసోహమైంది. ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకోని పక్షంలో ప్రైవేటు యజమాన్యాల దోపిడీ మరింతగా పెరిగే అవకాశం ఉంది. ఆ దిశగా ఆలోచన చేసి జిల్లా విద్యాశాఖను ప్రక్షాళన చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## బిసిలకు 42 శాతం రిజర్వేషన్స్ అమలు చేయాలి : ఎంపి



**ప్రజాపక్షం/ఖమ్మం :** స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్స్ అమలు చేయాల్సిందేనని భారత రాష్ట్ర సమితి పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కామారెడ్డి బహిరంగ సభలో ఎన్నికల ప్రచారంలో మేనిఫెస్టోలో బిసిలకు ఇచ్చిన హామీ మేరకు స్థానిక సంస్థల ఎన్నికలు, విద్య, ఉద్యోగ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్స్ అమలు చేయాలని ఎంపి రవిచంద్ర స్పష్టం చేశారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్స్ కోసం యుపిఏ పక్షాలతో కూడి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీవ్రతరం చేయాల్సిన బాధ్యత రేవంత్‌రెడ్డిపై, కాంగ్రెస్ నాయకత్వంపై ఉందన్నారు.

## అమరుల ఆశయసాధనకు పునఃరంకితంకండి

-ప్రకాశరావు సేవలు అజరామరం
-తూము ప్రకాశరావు వర్ధంతి సభలో బాగం





**ప్రజాపక్షం/ఖమ్మం :** అమరుల ఆశయ సాధనకు పునరంకితం కావాలని ప్రజా సమస్యల పరిష్కారమే ఎజెండాగా కార్యాచరణ రూపొందించుకోవాలని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు పిలుపునిచ్చారు. తుదిశ్వాస వరకు పేదల అభ్యున్నతే లక్ష్యంగా తూము ప్రకాశరావు పని చేశారని ఆయన సేవలు అజరామరమని సూర్య , చంద్రులు ఉన్నంత కాలం ప్రకాశరావు పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. సిపిఐ జిల్లా నాయకులు తూము ప్రకాశరావు 42వ వర్థంతి కార్యక్రమాన్ని శుక్రవారం బోనకల్ మండల పరిధిలోని రాయన్నపేట,కలకోట గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. రాయన్నపేట లోని సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రకాశరావు కాంస్య విగ్రహానికి బాగం హేమంతరావు పూలమాలలు వేసి నివాళులర్పించగా పార్టీ పతాకాన్ని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ ఆవిష్కరించారు. కలకోట గ్రామంలో తూము ప్రకాశరావు సహచరుడు, మాజీ సర్పంచ్ వెంగళ రాములు స్మారక స్తూపం వద్ద పార్టీ పతాకాన్ని రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి ఆవిష్కరించారు. పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కలకోటలో ప్రకాశరావు స్మారక స్తూపం వద్ద పార్టీ పతాకాన్ని సిపిఐ నాయకురాలు బత్తినేని నీరజ ఆవిష్కరించగా ఈ సందర్భంగా జరిగిన సభలో బాగం హేమంతరావు మాట్లాడుతూ తూము ప్రకాశరావు తుది శ్వాస వరకు పేదలకు భూమి దక్కాలని పోరాడారన్నారు. ప్రభుత్వ భూములను పేదలకు పంచడంలో ఆయన చూపిన చొరవ, పోరాట పటిమ నేటికీ ఆదర్శంగా నిలిచిందన్నారు. భూమి దక్కితేనే పేదలు ఆర్థికంగా ఎదుగుతారని భావించారన్నారు. కలకోట చెరువుకు సంబంధించి మత్స్యకార సొసైటీని ఏర్పాటు చేసి చెరువుపై ఆదాయాన్ని సొసైటీ సభ్యులకు దక్కేలా ఆయన పోరాడారన్నారు. 42 ఏళ్ల క్రితం ఆయన దారుణ హత్యకు గురైనప్పటికీ నేటికి పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. అమరుల ఆశయ సాధన కోసం పోరాడడమే వారికిచ్చే నివాళి అని హేమంతరావు తెలిపారు. అమరుల ఆశయ సాధన కోసం జరిగే ప్రజా పోరాటాల్లో పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. వందేళ్ల కమ్యూనిస్టు పార్టీ ప్రజా సమస్యల పరిష్కారంలో ముందు వరుసలో నిలిచిందని ప్రజల కోసం పనిచేసే కమ్యూనిస్టు పార్టీని ఆదరించి గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు, తూము రోషన్‌కుమార్, మండల కార్యదర్శి యంగళ ఆనందరావు, మండల నాయకులు బొమ్మినేని నాగేశ్వరరావు, బొమ్మినేని హన్మంతరావు, బత్తినేని చారిటబుల్ ట్రస్టు అధ్యక్షులు బత్తినేని నాగప్రసాద్, జక్కుల రామారావు, ఆకెన పవన్, యంగళ పెద్ద రమేష్, పూర్ణచంద్, తోటపల్లి ఆనందరావు, ఏలూరి రమేష్, మడుపల్లి వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## అతి పిన్నప్రాయంలోనే స్పోర్ట్స్‌లో ప్రతిభ కనబరిచిన చిన్నారి



**ప్రజాపక్షం/ఆళ్లపల్లి:** మండల కేంద్రానికి చెందిన పరమ సునీల్ సంగీత దంపతుల కుమార్తె దీప్సిక(డింపు) స్థానిక శాంతి విద్యానికేతన్ పాఠశాల నందు మూడవ తరగతి చదువుతూ కొత్తగూడెంలో జరిగిన తెలంగాణ క్రీడ విభాగంలో జిల్లా స్థాయిలో అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయిలో జరిగే క్రీడల్లో పాల్గొని అవకాశాన్ని సాధించింది. రాష్ట్ర స్థాయిలో జరిగే ఈ క్రీడా పోటీల్లో విజయం సాధిస్తే తెలంగాణ ప్రభుత్వ క్రీడా పాఠశాలలో ప్రవేశం లభిస్తుంది. ఈ పాఠశాలలో అనేక క్రీడా విభాగాలలో పాటు విద్య అలాగే నేషనల్ లెవెల్‌లో సత్తా చాటే విధంగా విక్షణను అందించడం జరుగుతుందని ఆల్లపల్లి మండలం నుండి అత్యంత చిన్న వయసులో స్పోర్ట్స్‌లో రాణిస్తున్న చిన్నారి దీప్సిక(డింపు)ను పలువురు అభినందిస్తున్నారు.

# జై భీం జై బాపు జై సంవిధాన్ ముమ్మరం చేయాలి

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** జిల్లా వ్యాప్తంగా జై భీమ్ జై బాపు జై సంవిధాన్ కార్యక్రమాన్ని ముమ్మరం చేయాలని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ తెలిపారు. శుక్రవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్‌లో జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ అధ్యక్షతన జిల్లా, మండల, పట్టణ అధ్యక్షులతో, జై సంవిధాన్ అభియాన్ మండల కో ఆర్డినేటర్లతో ఖమ్మం నగరంలోని డివిజన్ ఇంచార్జీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పువ్వాళ్ల దుర్గాప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని మండలాల్లో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని ముమ్మరం చేయాలన్నారు. ఇంకా నిర్వహించని ప్రాంతాల్లో యుద్ధ ప్రాతిపదికన నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించేందుకు మండల కో ఆర్డినేటర్లు మండల అధ్యక్షులతో సమన్వయం చేసుకుని పూర్తి చేయాలన్నారు. మండలాధ్యక్షులు గ్రామ కమిటీలను త్వరగా పూర్తి చేయాలని, ఖమ్మం నగర డివిజన్ ఇంచార్జీలు డివిజన్ ఎన్నిక త్వరితగతిన నిర్వహించి జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి నూతి సత్యనారాయణ, మేయర్ పునుకొల్లు నీరజ, అనుబంధాల జిల్లా అధ్యక్షులు కొత్తా సీతారాములు, దొబ్బల సౌజన్య, ముజాహిద్ హుస్సేన్, సయ్యద్ గౌస్, మొక్కా శేఖర్‌గౌడ్, బొడ్డు బొందయ్య, పిసిసి సభ్యులు వడ్డే నారాయణరావు, బ్లాక్, మండల, పట్టణ అధ్యక్షులు, కో ఆర్డినేటర్లు, డివిజన్ ఇంచార్జీలు తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి ఖమ్మం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఖమ్మం మయూరి సెంటర్‌లో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఫోరం కమిటీ బాధ్యులు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఆరవ హామీ అయిన ఉద్యమకారులకు 250 గజాల స్థలం, రూ. 10 లక్షల ఇంటి నిర్మాణానికి ఆర్థిక సాయం, పెన్షన్, హెల్త్ కార్డులు ఇస్తామని హామీ ఇచ్చిందన్నారు. రెండేళ్లు కావస్తున్నా ఇచ్చిన హామీని నెరవేర్చలేదన్నారు. వెంటనే ఇచ్చిన హామీలను నెరవేర్చాలని లేని పక్షంలో తగిన బుద్ధి చెబుతామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఫోరం రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ కెవి కృష్ణారావు, జిల్లా అధ్యక్షులు పసుపులేటి నాసరయ్య, అర్వపల్లి విద్యాసాగర్, సిపిఐ నాయకులు శింగు నర్సింహారావు, మేకల శ్రీనివాస్, సిహెచ్ సీతామహాలక్ష్మి, గాదె లక్ష్మి నారాయణ, ఎస్‌కె సైదా, విజయ్, పగడాల నరేందర్, లింగనబోయిన సతీష్, వెంకటేశ్వర్లు, నెల్లూరి అత్యుతరావు, పద్మాచారి, పాలకుర్తి కృష్ణ, విజయ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు రెడ్డిబోయిన వరలక్ష్మి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# ఏదులాపురం మున్సిపాలిటీని సందర్శించిన కమిషనర్

**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్:** ఖమ్మంరూరల్ మండలం ఏదులాపురం మున్సిపాలిటీ స్పెషల్ ఆఫీసర్, ఖమ్మం కమిషనర్ అభిషేక్ అగస్త్యా పెద్ద తండలోని కార్యాలయాన్ని శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ అధికారులతో పలు అంశాలపై చర్చించారు. కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్‌రెడ్డిని చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులు, పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు అవసరమైన పనులపై కమిషనర్‌కు పలు సూచనలు చేశారు...శానిటేషన్ సమస్య లేకుండా..జవాన్లను ఒక్కో గ్రూపుకి 10మందిగా విభజించి, ట్రాక్టర్ల ద్వారా చెత్తను సేకరించి దానవాయిగూడె డంపింగ్‌యార్డుకు తరలించాల్సిందిగా సూచించారు. భూవన్ సర్వేని నిర్వహించి అందులో ఇండ్లను పొందుపరచేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఒక్కో బిల్‌కలెక్టర్ రోజుకు 25ట్రేడ్ లైసెన్స్ ఇవ్వాలని ఆదేశించారు. మున్సిపాలిటీకి ఆదాయం వచ్చేలా ఎడ్వటైజ్‌మెంట్ల కోసం హోర్డింగ్లు ఏర్పాటు చేయాలన్నారు. కార్యాలయానికి వచ్చే ప్రజల సౌకర్యార్థం ఇందిరమ్మ క్యాంటిన్‌తో పాటు మీసేవ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలన్నారు. అలాగే వాటర్ పంప్‌లైన్లన్నింటిని ఆన్‌లైన్ చేయాలన్నారు. రూ.5కోట్ల అంచనతో కూడిన ప్రతిపాదనలు పంపించాలని కమిషనర్‌కు సూచించారు. అనంతరం అక్కడ నూతనంగా మున్సిపాలిటీ అవసరాల కోసం ఎస్‌టీ కమ్యూనిటి భవన్‌లో ఏర్పాటు చేసిన కార్యాలయ విభాగాలను పరిశీలించారు. దీనిపై సంతృప్తిని వ్యక్త పరిచారు.



## మూడోసారి సిపిఐ మండల కార్యదర్శిగా సుధాకర్



**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్:** ఖమ్మంరూరల్ మండలం, ఏదులాపురంమున్సిపాలిటీకి కలిపి గూడూరుపాడుకు చెందిన పుచ్చకాయల సుధాకర్ ముచ్చటగా మూడోసారి కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే సహాయ కార్యదర్శులుగా ఉన్న రంగారావు(మద్దులపల్లి), చెరుకుపల్లి భాస్కర్(ఏదులాపురం), కలింగి మోహన్‌రావు( కామంచికల్), బానోత్ రామ్మూర్తి(కస్నాతండా) ఎన్నికయ్యారు. గురువారం నిర్వహించిన సిపిఐ 14వ మండల మహాసభలో ఈ మేరకు నాయకత్వం నిర్ణయం తీసుకుంది. తొలుత ఖమ్మంరూరల్ మండలం, ఏదులాపురంమున్సిపాలిటీ బాడీని ఎన్నుకున్నారు. వారి ప్రతిపాదన మేరకు మండల కార్యదర్శి, సహాయ కార్యదర్శులు నియామకమయ్యారు. నూతనంగా ఏర్పాటైన బాడీ మూడు సంవత్సరాలు కొనసాగనుంది.

## 9న జరిగే దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

**ప్రజాపక్షం/ మధిర రూరల్ :** జూలై 9తేదీన జరిగే దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు శీలం నర్సింహారావు పేర్కొన్నారు. మధిర సిఐటియు కార్యాలయం నందు సిఐటియు కన్వీనింగ్ కమిటీ సమావేశం పడకంటి మురళీ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూలై 9వ తేదీన దేశ వ్యాప్తంగా జరుగు సమ్మె జయప్రదం చేయాలని, కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను నాలుగు కోడ్లుగా విభజించి కార్మికులకు అన్యాయం చేయాలని చూస్తుందన్నారు. అంతేకాకుండా రూ.26వేలు వేతనం చెల్లించాలని, కాంట్రాక్ట్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని తదితర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం డిమాండ్ల కూడిన వినతి పత్రాన్ని ఎంఇఈఓ వై.ప్రభాకర్‌కు అందచేశారు. ఈ కార్యక్రమంలో హామాలీలు, ఆర్‌డబ్ల్యుఎస్ కార్మికులు, మధ్యాహ్నభోజన కార్మికులు, వ్యవసాయ కార్మికులు, రైతులు పాల్గొన్నారు.



## అనాథ మృతదేహాలకు అంత్యక్రియలు

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** గుర్తు తెలియని రెండు అనాథ మృతదేహాలకు అన్నం ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంత్యక్రియలు నిర్వహించారు. ఖమ్మం ప్రభుత్వ వైద్యశాలలో గుర్తు తెలియని ఓ మహిళ, గుర్తు తెలియని మరో వ్యక్తి చికిత్స పొందుతూ 10 రోజుల క్రితం చనిపోయారు. వైద్య సిబ్బంది మార్చురీలో మృతదేహాలను భద్రపరిచారు. ఇప్పటి వరకు ఆ మృతదేహాల కొరకు ఎవరు రాకపోవడంతో పోలీసులు, వైద్య సిబ్బంది అన్నం ఫౌండేషన్ బాధ్యులకు సమాచారం అందించారు. పోలీసుల సూచనల మేరకు అన్నం ఫౌండేషన్ బాధ్యులు అన్నం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మృతదేహాలను స్వాధీనం చేసుకుని బల్లేపల్లి వైకుంఠధామంలో దహన సంస్కారం చేశారు. అన్నం ఫౌండేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



## విద్యుత్ అధికారులు పొలం బాట

**ప్రజాపక్షం/ రఘునాథపాలెం :** విద్యుత్ శాఖాధికారులు పొలం బాట కార్యక్రమం చే పట్టారు. శుక్రవారం రఘునాథపాలెం మం డలంలో పొలం బాట కార్యక్రమంలో భాగంగా విద్యుత్ శాఖ డిఈ (టెక్నికల్) బాబురావు ఆధ్వర్యంలో మండల పరిధిలోని మల్లేపల్లి, గడ్డికుంట తండా, బావోజీ తండా గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా పొలాల వెంబడి ప్రమాదకరంగా ఉన్నటువంటి విద్యుత్ లైన్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఐదు ప్రాంతాల్లో లైన్లు చాలా క్రిందగా ఉండి రైతులకు ప్రమాదకరంగా ఉన్నట్లు గుర్తించారు. వెంటనే వాటిని సరి చేయాలని సంబంధిత ఏఈకి సూచించారు. రైతులకు విద్యుత్ భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిఈ బాబురావు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో విద్యుత్ సమస్యలు తలెత్తినచో విద్యుత్ సిబ్బందికి లేదా 1912 టోల్‌ఫ్రీ నెంబర్‌కు కాల్ చేయాలని సూచించారు. బట్టలు ఆరేసుకునే దండ్యాలను తాళ్లతో కానీ, ఇన్సులేటెడ్ జిఐ వైర్లతో కానీ ఏర్పాటు చేసుకోవాలన్నారు. రైతులు స్వయంగా విద్యుత్ పనులు చేపట్టవద్దని సూచించారు. సర్వీసు వైర్లు అతుకులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం రైతుల మోటార్లను తనిఖీ చేసి సర్వీసు వైరు యొక్క నాణ్యతను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏడిఈ సంజయ్, ఏఈలు , సిబ్బంది పాల్గొన్నారు.




## 30న స్పాట్ అడ్మిషన్

**ప్రజాపక్షం/ రఘునాథపాలెం :** రఘునాథపాలెంలోని మహాత్మజ్యోతిబా పూలే గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో మొదటి సంవత్సరం ప్రవేశాలకు ఈనెల 30న తక్షణ ప్రవేశాలు (స్పాట్ అడ్మిషన్) నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డా॥ వెంకటేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంజెపి మహిళా డిగ్రీ కళాశాల (ఎస్ఎన్‌మూర్తి పాలిటెక్నిక్ కళాశాల) రఘునాథపాలెం నందు స్పాట్ అడ్మిషన్ జరుగుతుందని తెలిపారు. మొదటి సంవత్సరం బిఏ (హెచ్ఈపి), బికాం (సిఏ), బికాం (బిఏ), బియస్సి (ఎంపిసి), (ఎంపిసిఎస్), (ఎంఎస్‌డిఎస్), (బిజెడ్‌సి), (ఎంబిజెడ్‌సి) విభాగాల్లో అడ్మిషన్లు జరుగుతాయన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు టిసి, టెన్త్, ఇంటర్ మెమో, ఆదాయ, కులం, ఫిజికల్ ఫిట్‌నెస్ సర్టిఫికెట్, పాసుపోర్టు సైజు ఫోటోలు (10), రెసిడెన్షియల్ సర్టిఫికెట్ తీసుకుని ఈనెల 30న సోమవారం ఉదయం 11 గంటల లోపు కళాశాలకు వచ్చి తమ పేర్లను నమోదు చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 9963930937, 7032632863 నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.

## కార్మికుల అక్రమ అరెస్టులను ఖండించాలి

ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ : ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్తున్న గ్రామ పంచాయతీ కార్మికులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) జిల్లా ప్రధాన కార్యదర్శి పిట్టల మల్లయ్య తెలిపారు. శుక్రవారం హైదరాబాద్‌లోని కమిషనర్ కార్యాలయం ఎదుట గ్రామ పంచాయతీ కార్మికులు తలపెట్టిన ఆందోళన కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల నుంచి తరలి వెళ్తున్న గ్రామ పంచాయతీ కార్మికులను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం తగదన్నారు. దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని, ప్రజాస్వామ్యవాదులంతా ఖండించాలన్నారు. సమస్యల పరిష్కారం కోసం సామరస్యంగా పోరాటం సాగిస్తున్న కార్మికులను అరెస్టు చేయడం సరికాదని పిట్టల మల్లయ్య తెలిపారు.

## భర్త ఇంటి ఎదుట భార్య న్యాయ పోరాటం

**ప్రజాపక్షం/ఖమ్మం రూరల్ :** భర్త ఇంటి ఎదుట భార్య న్యాయ పోరాటానికి దిగిన సంఘటన ఖమ్మం రూరల్ మండలంలో శుక్రవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... మండల పరిధిలోని ఎం. వెంకటాయపాలెం గ్రామానికి చెందిన పాపిట్ల శ్రీను రెండవ కుమారుడు పాపిట్ల మహేష్ ముత్తగూడెం గ్రామానికి చెందిన చెరుకుపల్లి పరిమళ ను 2024 వివాహం చేసుకున్నాడు. వీరికి ఒక కుమారుడు కూడా ఉన్నాడు. గత కొంత కాలంగా భార్యను పట్టించుకోకుండా భర్త ముఖం చాటేశాడు. దీనితో మహిళా సంఘాలతో కలిసి పరిమళ మహేష్ ఇంటి ఎదుట ధర్నా చేసింది. విషయం తెలుసుకున్న పోలీసులు రంగ ప్రవేశం చేసి వారిని సముదాయించారు. పెద్ద మనుషుల సమక్షంలో మాట్లాడుకోవాలని సూచించారు. ఇదిలా ఉండగా భార్యను వేధిస్తున్న వ్యక్తి కానిస్టేబుల్ కావడం గమనార్హం.



# ఆపరేషన్ ముస్కాన్-11ను విజయవంతం చేయండి

**- పోలీసుకమిషనర్ సునీల్‌దత్**



**ప్రజాపక్షం/ఖమ్మం క్రైం :** బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ ముస్కాన్ 11ను విజయవంతం చేయాలని పోలీసుకమిషనర్ సునీల్‌దత్ అధికారులను ఆదేశించారు. స్థానిక పోలీసుకమిషనర్ కార్యాలయంలో శుక్రవారం వివిధ శాఖల అధికారులతో ఆపరేషన్ ముస్కాన్ నిర్వాహణపై నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తప్పిపోయిన పిల్లలను గుర్తించి పునరావాసం కల్పించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా బృందాలుగా ఏర్పాడి వివిధ పరిశ్రమలు, వ్యాపార సముదాయాల్లో తనిఖీలు చేసి పిల్లలు ఎక్కడైనా పనులు చేస్తున్నట్లు గుర్తిస్తే సంభందిత పరిశ్రమలు, సముదాయాల యజమానులు, నిర్వాహకులపై కేసులు నమోదు చేయాలని అన్నారు. తనిఖీలలో పిల్లలు ఉన్నట్లు గుర్తిస్తే వారిని వారి తల్లిదండ్రులకు అప్పగించాలన్నారు. జిల్లాలో ఎక్కడైనా బాలకార్మికులు కనిపిస్తే వెంటనే 100, 1098 ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. ఆపరేషన్ ముస్కాన్ ప్రతి ఏటా జూలై 1 నుంచి 31వ తేదీ వరకూ పోలీసుశాఖ ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది ప్రత్యేక తనిఖీలు నిర్వహించి బాల కార్మికులను గుర్తించడం జరుగుతుందన్నారు. అందుకు అవసరమైన ప్రణాళిక ఇప్పటికే సిద్దం చేసినట్లు తెలిపారు. పిల్లలు పనిచేసే హోటళ్లు, మెకానిక్ షాప్‌లు, గోదాములు, దుకాణాలు తదితర ప్రాంతాల్లో వ్యూహాత్మక తనిఖీలు నిర్వహించాలని సూచించారు. గత ఏడాది 79 మంది బాలకార్మికులను గుర్తించి వారిని వెట్టిచాకిరి నుంచి విముక్తి కల్పించి వారి తల్లిదండ్రులకు అప్పగించినట్లు తెలిపారు. అదే తరహాలో ఈ ఏడాది ఆపరేషన్ స్మైల్ 11 కార్యక్రమం చేపట్టి 53 మందిని వెట్టి చాకిరి నుంచి రక్షించి 44 మందిని వారి తల్లిదండ్రులకు అప్పగించినట్లు పేర్కొన్నారు. మరో 9 మందిని రెస్క్యూ హోంకు తరలించినట్లు సిపి తెలిపారు. ఈ సమావేశంలో అడిషనల్ డిసిపి ప్రసాద్‌రావు, డిఈఓ సత్యనారాయణ, కార్మికశాఖ డిప్యూటి కమిషనర్ విజయభాస్కర్ రెడ్డి, జిల్లా బాలల సంరక్షణశాఖ అధికారిణి టి.విష్ణువందన, ఆరోగ్యశాఖ నోడల్ అధికారిణి డాక్టర్ చందన, బాలల సంరక్షణ కమిటీ సభ్యురాలు అనిత, ఇన్స్‌స్పెక్టర్ స్వామి పాల్గొన్నారు.

# అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి

**ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న ఇందిరమ్మ గ్రామ కమిటీలు : సుంకర సుధాకర్**






**ప్రజాపక్షం/వైరా:** ఇందిరమ్మ పేరుతో గ్రామ వార్డు కమిటీల వాళ్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. గండగలపాడు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు అర్హులకు ఇవ్వాలని స్థానిక మున్సిపాలిటీ వద్ద ఆందోళన నిర్వహించారు. ఇల్లు లేక కిరాయికి ఉంటున్న ఇళ్లు ఇవ్వలేదు. ఇందిరమ్మ కమిటీ పేరుతో వాళ్లు ఇష్టం వచ్చిన వాళ్ల పేర్లు పెట్టి లిస్ట్ ఇచ్చారు. ఇచ్చిన లిస్టు ఆధారంగా స్పెషల్ ఆఫీసర్లు ఎంక్వయిరీ చేశారు. కాని గ్రామంలో ఇల్లు లేని పేదలు ఎంతమంది ఉన్నారు. వాస్తవంగా అర్హులు ఎవరు అనేది అధికారులు సర్వే చేయాల్సి ఉందని సుంకర సుధాకర్ అన్నారు. ఇందిరమ్మ కమిటీ వాళ్లు ఇచ్చిన పేర్లు వారికి మంజూరు చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా గత ఆరు నెలల నుండి ఇందిరమ్మ ఇళ్లు ఇసుత్నా్నమని పాలకవర్గాలు చెబుతున్నాయి. వర్షాకాలం ఖరీఫ్ సీజన్‌లో ఉన్న గుడిశను పీకేసి గ్రామీణ ప్రాంతంలో కిరాయికి ఇళ్లు లేక ఆషాడ మాసం పేరుతో ఇళ్లు కట్టుకునే పరిస్థితి లేని సమయంలో ఇళ్లు మంజూరు చేసి స్థానిక ఎన్నికల్లో లబ్ది పొందాలని, రాష్ట్ర ప్రభుత్వం చూస్తుంది రాజకీయాలకు అధికంగా ఇళ్లు మంజూరు చేసి అర్హులైన అందరికి ఇళ్లు ఇవ్వాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, మచ్చా మణి, గుమ్మా నర్సింహారావు, కామినేని రవి, పల్లెబోయిన కృష్ణ, పల్లెబోయిన వెంకటేశ్వరరావు, చింతయ్య, రామారావు, వాసిరెడ్డి విద్యాసాగర్‌రావు, కిన్నెర మోతి, గొర్ల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రామంలో అర్హులకు అందని ఇందిరమ్మ ఇళ్లు

**-సంవత్సరాల తరబడి ఉన్నవారికి ఇళ్లు లేవు**
**-వాసిరెడ్డి రవి, అయినాల కనకరత్నం**



**ప్రజాపక్షం/వైరా:** వైరా మండలం కెజి సిరిపురం గ్రామంలో అర్హులైన పేదవారికి ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడం లేదని గ్రామంలో లేకుండా ఎక్కడ నుంచో వచ్చి ఉన్న వారికి ఇళ్లు మంజూరు చేస్తున్నారని, నిజమేనా నిరుపేదలకు న్యాయంజరగడం లేదని సిరిపురం గ్రామానికి చెందిన వాసిరెడ్డి రవి, అయినాల కనకరత్నం అన్నారు. శుక్రవారం వైరా మండల పరిషత్ కార్యాలయం వద్ద వినతిపత్రం అందించిన అనంతరం వారు మాట్లాడుతూ గ్రామంలో గత కొన్ని సంవత్సరాల నుండి స్థానికంగా ఉంటున్న ముస్లీంలకు ఒక్కరికి కూడా ఇందిరమ్మ ఇళ్లలో చోటు లభించలేదని ఎంతోమంది నిరుపేదలు ఉన్నారని, అదేవిధంగా దళితుల్లో కూడా నిరుపేదలు ఉన్నారని వారికి న్యాయం జరగలేదని కేవలం ఇందిరమ్మ కమిటీ పేరుతో వారికి నచ్చిన వారికే ఇళ్లు పేర్లు వ్రాసి ఇస్తున్నారని, అర్హత లేకపోయినా కూడా ఇళ్లు ఇవ్వడం లేదని వారు ప్రశ్నించారు. ఇందరిమ్మ ఇళ్లు నిజమైన లబ్ధిదారులకు అందకపోవడంతో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందించడంతో పాటు తహశబుల్దార్, ఎంపిడివోకు వివరించడం జరిగిందని అన్నారు. గ్రామంలో కొన్ని సంవత్సరాల నుండి ఉన్న స్థానికులకు ఇళ్లు లేక ఒకే ఇంట్లో ఎంతో మంది ఇబ్బంది పడుతున్నారని అలాంటి అర్హులను కూడా గుర్తించకుండా ఎక్కడి నుంచో బయట నుంచి వచ్చి ఉన్నవాళ్లకు ఇళ్లు కేటాయిస్తున్నారని ఇది పద్ధతి కాదని, ప్రభుత్వం చెఇప్పన నిబంధనలు ఏమిటి? ఇక్కడ జరుగుతున్న ఎంపిక నిబంధన ఏమిటని వాళ్ళు ప్రశ్నించారు. అధికారులు పూర్తిగా కాంగ్రేస్ పార్టీ నాయకులు చెప్పిన విధంగానే ఎంపిక చేస్తున్నారు తప్ప వాస్తవ పరిస్థితులను పరిశీలించి సర్వే చేసి నిజమన లబ్దిదారుల ఎంపిక చేయడం లేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇళ్ళు నిజమైన లబ్దిదారులకు ఇవ్వాలని లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని వారు వివరించారు.

# వరి వెదజల్లే తీరును పరిశీలించిన వ్యవసాయ అధికారులు

**ప్రజాపక్షం/వైరా:** వైరా మండలం దాచాపురం గ్రామంలో శుక్రవారం నేరుగా వరి విత్తనాలు జల్లుతున్న పొలాన్ని వైరా వ్యవసాయ సహాయ సంచాలకులు కరుణశ్రీ అదేవిధంగా మండల వ్యవాయ అధికారి మయాన మంజుఖాన్ వరి వెదజల్లే తీరును పరిశీలించడం జరిగింది. వరి వెదజల్లే పద్ధతి వలన అనేక లాభాలు ఉన్నాయని చెప్పడం జరిగింది. రైతుకి కూలీల ఖర్చు తగ్గడే కాకుండా రైతుకి లాభదాయకంగా ఉంటుందని చెప్పడం జరిగింది. ప్రతి రైతు వెదజల్లే పద్ధతిని ఎంచుకొని లాభసాటి వ్యవసాయ చేయాల్సిందిగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి సపవట్ సైదులు, రైతులు గూడూరు కృష్ణారెడ్డి, శేషిరెడ్డి, అయిలూరి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# అస్తవ్యస్తంగా అండర్ డ్రైనేజి పనులు



**ప్రజాపక్షం/ మధిర :** మధిర మున్సి పాల్టీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజి పనులు అస్తవ్యస్తంగా జరుగుతున్నాయని బిజెపి పార్టీ నాయకులు విమర్శించారు. శుక్రవారం మున్సిపాల్టీ పరిధిలోని 16వ వార్డు లో జరుగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజి పనులను బిజెపి పార్టీ నాయకులు పరిశీ లించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అండర్ గ్రౌండ్ డ్రైనేజి పనుల్లో కాంట్రాక్టర్ నిర్లక్ష్యం స్పష్టంగా కనబడుతుందని, పైపుల కోసం తీసిన గుంటల పూర్తిగా పూడ్చకుండా వదిలివేయటం వల్ల వర్షానికి నీళ్లు చేరి ఆ గుంతల్లో ప్రజల పడ్డ సంఘటనలు జరగుతున్నాయన్నారు. కాంట్రాక్టర్ ఒక రోడ్డు పూర్తి చేసిన తర్వాతే మరో రోడ్డుపై పనులు చేయకుండా ఇష్టమొచ్చినట్లు రోడ్లన్ని తవ్వుతున్నారని ఆరోపించారు. దీనిపై మున్సిపల్ కమీషర్ స్పందించి అండర్ గ్రౌండ్ డ్రైనేజి పనులు సక్రమంగా జరిగేలా చర్యలుతీసుకోవాలని వినతి పత్రాన్ని అందచేసి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ, రూరల్ మండల అధ్యక్షులు శివరాజ్ సుమంత్, గడ్డం శ్రీహరిచౌదరి, జిల్లా కార్యదర్శి చిలువేరు సాంబశివరావు, జిల్లా అధికార ప్రతినిధి రామిశెట్టి నాగేశ్వరరావు, జిల్లా నాయకులు మర్సకట్ల స్వర్ణకార్, పాపట్ల రమేష్, మండల నాయకులు పగడాల నాగేంద్రబాబు, బియ్యవరపు రామకృష్ణ, దోర్నాల రవీందర్, సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

# వంద పడకల ఆసుపత్రిలో మౌలిక వసతులకు రూ.4కోట్లు మంజూరు



**ప్రజాపక్షం/ మధిర :** మధిర పట్టణంలో నూతనంగా నిర్మించిన వందపడకల ఆసుపత్రిలో మౌలిక వసతుల ఏర్పాటు కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.4కోట్లు మంజూరు చేసిందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ అన్నారు. శుక్రవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మధిర పట్టణంలో 30పడకల ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా మార్చడం కోసం తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్‌శాఖ మంత్రి మల్లు భట్టివిక్రమార్క గత ప్రభుత్వంలో పట్టుబట్టి రూ.34కోట్లు నిధులు మంజూరు చేయించారని తెలిపారు. వంద పడకల ఆసుపత్రిలో అత్యాధునిక వైద్య పరికరాలు, వైద్య సిబ్బంది, మౌలిక వసతుల ఏర్పాట కోసం ఈ నిధులను యుద్ధ ప్రాతిపదికన మంజూరు చేయించటం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వానికి కట్టుబడి పనిచేస్తుందని, మధిరలోని వందపడకల ఆసుపత్రిలో మౌలిక వసతులకు రూ.4కోట్లు మంజూరు చేసిన మల్లు భట్టివిక్రమార్కకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మధిర నియోజకవర్గ యువజన అధ్యక్షులు తూమాటి నవీన్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్, దంపా వెంకటేశ్వరరెడ్డి, చిలువేరు బుచ్చి రామయ్య, కర్నాటి రామారావు, బొమ్మకంటి హరిబాబు, నిడమానూరు వంశీకృష్ణ, రామారావు, లక్ష్మారెడ్డి, సత్యానందం తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులు సమస్యల పరిష్కారానికి పోరాటాలకు సిద్ధం కావాలి



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** వ్యవసాయ కూలీలు, మధ్యాహ్న భోజనం కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం పోరాటానికి సిద్ధం కావాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దండు ఆదినారాయణ పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిత్యవసర సరుకులు ధరలు పెరగటంతో సామాన్యుల బ్రతుకు దుర్భరంగా మారిందన్నారు. ధరల తగ్గించడంలో మోడీ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. వ్యవసాయ కూలీలకు ఇచ్చే ఇందిర ఆత్మీయ భరోసా రూ.12 వేలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహాసభలు జులై 4న కొణిజర్లలో జరుగుతాయని, ఈ మహాసభలో వ్యవసాయ కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం సత్తుపల్లి డివిజన్ నాయకులు తాటి వీరభద్రం, పరస రాజు కుమారి, పాలకుర్తి వీరయ్య, రాజశేఖర్, తాటి చిన్న వీరభద్రం, తాటి రాజమ్మ, కలపాల వెంకటేశ్వరావు, సిద్దెనపల్లి రాంబాబు, మడకం భద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వ్యకాస మండల మహాసభను జయప్రదం చేయండి

**-సీపీఐ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు**

**ప్రజాపక్షం/చింతకాని :** శనివారం రామకృష్ణాపురం గ్రామంలో జరిగే తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం చింతకాని మండల మహాసభ ను జయప్రదం చేయాలని సీపీఐ చింతకాని మండల కార్యదర్శి దూసరి గోపాలరావు కోరారు. ఈ మహాసభలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి , కొండపర్తి గోవిందరావుతో పాటు జిల్లా కార్యవర్గ సభ్యులు ఏపూరి రవీంద్రబాబు, వ్యకాస జిల్లా కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షుడు పగిడిపల్లి ఏసు తో పాటు జిల్లా నాయకులు హాజరవుతారని ఈ సభలో వ్యవసాయ కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు కార్మికులను సంఘటితం చేసి పోరాటాలు నిర్వహించుటకు అనేక పోరాటాల రూపకల్పనకు చర్చించవచ్చని ఈ మహాసభకు వ్యవసాయ కార్మికులు అధిక సంఖ్యలో హాజరై మహాసభను జయప్రదం చేయాలని కోరారు.

# అంగన్వాడీ భవనానికి శంకుస్థాపన



**ప్రజాపక్షం/అన్నపురెడ్డిపల్లి:** మండల కేంద్రంలో అంగన్వాడీ భవనానికి అశ్వారావుపేట ఎంఎల్ఏ జారే ఆదినారాయణ శంకుస్థాపన చేశారు. మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో ఎస్సీ 1 అంగన్వాడీ సెంటర్‌కు పాత భవనం శిథిలం కావడంతో చాలా సంవత్సరాలుగా పక్కా భవనం లేకుండా పోయింది. అద్దె ఇంట్లో అంగన్వాడీ సెంటర్‌ను నిర్వహించడం జరుగుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మాత శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసూరి అనసూర్య(సీతక్క) చొరవతో రాష్ట్రంలో చాలా అంగన్వాడీ కేంద్రాలకు నూతన భవనాల నిర్మాణం కొరకు నిధులను కేటాయించారు. దీనిలో భాగంగా ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సుమారు 8లక్షల రూపాయల వ్యయంతో పక్కా భవనాన్ని నిర్మించుటకు అన్నపురెడ్డిపల్లి ఎస్సీ కాలనీ నందు శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల అభివృద్ధి కొరకు ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుందని, ఎన్నో ఏళ్లుగా లేనటువంటి అంగన్వాడీ పిల్లలకు ప్రత్యేక పక్కా భవనాన్ని నిర్మించడం కోరకు రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం పరచుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపిఓ షభాన, చంద్రుగొండ ప్రాజెక్ట్ సూపర్వైజర్ అరుణ, అంగన్వాడీ కార్యకర్తలు శివకుమారి, వెంకటలక్ష్మి, పరసా కుమారి, లావణ్య, పార్వతి, విజయ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు వనమా గాంధీ, జిల్లా నాయకులు పరసా వెంకటేశ్వర్లు, బోడ పద్మ, శ్రీను, రాజా, పూర్ణ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ముంపు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలి



**ప్రజాపక్షం/భద్రాచలం :** గోదావరి వరదల వల్ల ముంపుగురయ్యే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని భద్రాచలం ఆర్‌డిఓ దామోదర్ రావు అధికారులకు సూచించారు. శుక్రవారం ఏర్పాటు చేసిన గోదావరి వరదల సంభవిస్తే తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిలాల్లో ప్రతీ ఏటా వదల తాకిడి అధికంగా ఉంటున్న నేపథ్యంలో ఇప్పటి నుండే సరైన ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. గతంలో మాదిరిగా ముంపు ప్రాంత గ్రామాలను గుర్తించి పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఉద్యోగులు ఎవ్వరి వరదల సమయంలో అనుమతి లేకుండా సెలవులు పెట్టవద్దని, అధికారులంతా సమన్వయంతో పనిచేసి వరదల ప్రభావాన్ని సమర్ధవంతంగా ఎదుర్కోవాలన్నారు. వరదల సమయంలో ఎలాంటి ఆస్తి, ప్రాణ, పశు నష్టం సంభవించకుండా చూడాలని సూచించారు. మంచినీరు, ఆహారం, మందులను సిద్ధంగా ఉంచుకోవాలని, వరదలు వచ్చినప్పుడు ప్రజలు నీటిలోనికి వెళ్లకుండా చూడాలన్నారు. వరద పునరావాస కేంద్రాల వద్ద విద్యుత్ సదుపాయంతో పాటు మౌళిక వసతుల కల్పన ఎంతో అవసరమని, వరద శరణార్ధులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వ యంత్రాగానిదే అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్‌పి విక్రాంత్ కుమార్ సింగ్, ఎస్‌డిసి రవీంధ్రనాద్, జిల్లా, డివిజనల్ అధికారులు, తహశిల్దార్లు, ఎంపిడిఓలు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయిలో గుర్తింపు వచ్చేలా అంతా కలిసి పనిచేశాం

**- ఐటిడిఏ పిఓ రాహుల్**



**ప్రజాపక్షం/భద్రాచలం :** కలిసికట్టుగా ప్రణాళిక బద్దంగా పనిచేయడం వల్ల అనుకున్నది సాధించి ఐటిడిఏకు జాతీయస్థాయిలో గుర్తింపు వచ్చేలా కృషి చేశామని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ అన్నారు. ఈ ఏడాది కాలం పాలనను పిఓ పూర్తి చేసుకున్న సందర్భంగా సిబ్బంది ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పిఓ మాట్లాడుతూ విద్యార్ధుల విద్యాభివృద్ధికి సొంతగా నిర్ణయాలు తీసుకున్నట్లు తెలిపారు. తద్వారా మంచి ఫలితాలు వచ్చాయన్నారు. గిరిజన విద్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. దీంతో మంచి ఫలితాలు వస్తున్నాయన్నారు. అందరి కృషితోనే పదో తరగతి ఫలితాల్లో నూరుశాతం ఫలితాలు వచ్చాయన, గిరిజన సంస్కృతి సంప్రదాయాలు కాపాడుకునేంపకు గిరిజన మ్యూజియాన్ని ఏర్పాటు చేసుకున్నామని, దీనికి దేశవ్యాప్తంగా ఆధరణ లభించిందన్నారు. గిరిజన మహిళ ఆర్ధికాభివృద్ధికి కార్యక్రమాలు, గిరిజన మహిళా సంఘాలకు ఇసుక రీచ్‌లు వంటివి ఐటిడిఏ ద్వారా అమలు చేస్తున్నట్లు తెలిపారు. గిరిజనాభివృద్ధికి అధికారులంతా ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఓకు పూలగుచ్చాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ జనరల్ డేవిడ్ రాజ్, డిడి మణెమ్మ, ఆర్‌సిఓ అరుణకుమారి, ఇఇ హరీష్, ఎస్ఓ భాస్కర్‌తోపాటు పలు యూనిట్ల అధికారులు పాల్గొన్నారు.

# ఈనెల 30 నాటికి రేషన్ బియ్యం తీసుకోవాలి

**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** జిల్లాలోని తెల్లరేషన్ కార్డులంతా ఈనెలాఖరు నాటికి మూడు నెలల రేషన్ బియ్యాన్ని తీసుకోవాలని జిల్లా సిపిల్ సప్లై అధికారి రుక్మిణి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మూడు నెలల రేషన్ బియ్యం సరఫరాలో భాగంగా రెండు పూటలా చౌకదుకాణాలు తెరిచి బియ్యాన్ని పంపిణీ చేస్తున్నారని అన్నారు. రేషన్ షాపులు తెరవని డీలర్లపై క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని చెప్పారు. 30వ తేది తర్వాత బియ్యం సరఫరా నిలుపుదల చేస్తామని సూచించారు.

# అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయండి



**ప్రజాపక్షం/భద్రాచలం :** పట్టణంలోని అంబేద్కర్ సెంటర్లో ఇప్పటికైనా కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని మాలమహానాడు జిల్లా అధ్యక్షులు అల్లాడి పాల్‌రాజ్ అన్నారు. స్థానిక అంబేద్కర్ సెంటర్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజ్యాంగాన్ని అందించిన మహానీయుని విగ్రహాన్ని ఏర్పాటు చేయడంలో తాత్సారం ఎందుకని ప్రశ్నించారు. మాజీ ఎంఎల్‌ఏ పొదెం వీరయ్య కాంస్య విగ్రహాన్ని తెప్పించి ఏడాది అవుతోందని, అయినప్పటికీ దానిని అంబేద్కర్ సెంటర్లో విగ్రహస్థాపనకు అడ్డంకులు ఎందుకన్నారు. ఇప్పటికైనా ఎంఎల్ఏ డా. తెల్లం వెంకట్రావు, మాజీ ఎంఎల్ఏ పొదెం వీరయ్యలు కలిసికట్టుగా విగ్రహ ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. కుసిని కార్తీక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బర్ల రామకృష్ణ, చీకటి దశంబాబు, దామళ్ల సత్యం, బర్ల భవాని, అల్లాడి సుహాసిని, శ్యాం, వీరబాబు, తుమ్మల రాణి, శిరీష, సత్యవతి , అరుణ్, కార్తీక్, దిలీప్, సామ్యేలు, స్వామి, ఏసు, శాంతిరాజు, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రుగొండ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన ఎస్పీ



**ప్రజాపక్షం/చంద్రుగొండ:** చంద్రుగొండ పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆకస్మికంగా సందర్శించారు. ఈసందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే క్రమ శిక్షణా చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న కేసులను సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్‌లో పని చేసే అధికారులు సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో జూలూరుపాడు సిఐ ఇంద్రాసేనారెడ్డి, ఎస్ఐ శివరామకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

# కొండరెడ్ల అభివృద్ధికి కృషి చేస్తున్నాం



**ప్రజాపక్షం/భద్రాచలం :** కొండరెడ్ల అభివృద్ధికి మార్గదర్శకాల ప్రకారం కృషి చేస్తున్నట్లు ఐటిడిఏ పిఓ రాహుల్ అన్నారు. గవర్నర్ దత్తతు తీసుకున్న పూసుకుంట, గోగులపూడి గ్రామాల్లో కొండరెడ్ల అభివృద్ధి కోసం విడుదలచేసిన నిధులతో వారి అభివృద్ధికి కృషి చేయాలనే లక్ష్యంగా గవర్నర్ కార్యాలయం నుండి ప్రధాన కార్యదర్శి దాన కిషోర్ నిర్వహించిన వీడియో కాన్ఫిరెన్స్‌కు పిఓ హాజరయ్యారు. ఈసందర్భంగా పిఓ విసిలో మాట్లాడుతూ అశ్వారావుపేట మండలంని గోగులపూడి,, దమ్మపేట మండలంలోని పూసుకుంట గ్రామాలలోని కొండరెడ్ల సంక్షేమం కోసం విడుదలైన రూ.48 లక్షళ 17వేలతో 11 రకాలపనులు నిర్వహించినట్లు తెలిపారు. టెంట్ హౌస్‌లు రూ.10 లక్షలతో అందించామని, రెండు పవర్ టిల్లర్లు , 20 సోలార్ పంపులు, 5కేవి జనరేటర్ వారం రోజుల్లో గుబ్బల మంగమ్మ ఆలయానికి అందిస్తామని చెప్పారు. వెదురు కళాకండాలు తయారు చేసి 9 మిషన్లు, ఆగర్‌బత్తి మిషన్, సాంబ్రాణి కప్పుల మిషన్ 15 రోజుల్లో అందించనున్నట్లు చెప్పారు. మహిళలకు తేనెటీగల పెంపకంతో పాటు పలు రకాల ఉత్పత్రి తయారీలపై శిక్షణ ఇచ్చి తయారీకి సహకరిస్తున్నట్లు పిఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ జనరల్ డేవిడ్ రాజ్, జేడిఎం హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# దామరచర్లలో డెంగ్యూ కేసు నమోదు

**-పారిశుద్ధ పనులు ముమ్మరం**



**ప్రజాపక్షం/చంద్రుగొండ:** మండల పరిధిలోని దామరచర్ల గ్రామంలో డెంగ్యూ పాజిటివ్ ఓ వ్యక్తికి రావడంతో గ్రామంలో పారిశుద్ధ పనులను అధికారులు శుక్రవారం ముమ్మరంగా చేశారు. గ్రామంలో ఇంటింటికి వెళ్లి మురుగునీటి నిల్వలు ఉండకుండా చూడాలని, దోమలు పుట్టకుండా, కుట్టకుండ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య, పంచాయితీ సిబ్బంది అవగాహన కల్పించారు. మురుగునీటి నిల్వలు ఉండే ప్రదేశాలలో ఆయిల్ బాల్స్ వేయాలన్నారు. ఖాళీ పాత్రాల్లో నీటి నిల్వలు ఎక్కువ రోజులు ఉండకుండా చూసుకోవాలని సూచించారు. జ్వరం వస్తే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి రావాలని తెలిపారు. డెంగ్యూ సోకిన వ్యక్తి కంచు బీరయ్యకు వైద్య సలహాలు అందించారు.

# కేటిపిఎస్‌లో ప్రమాదం

**-ఆర్టిజన్ కార్మికుడు మృతి**

**-కోటి ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి : ఏఐటియుసి**



**ప్రజాపక్షం/ పాల్వంచ :** పాల్వంచ కేటిపిఎస్ కర్మాగారంలో ప్రమాదం సంభవించి ఓ ఆర్టిజన్ కార్మికుడు మృతి చెందిన సంఘటన శుక్రవారం జరిగింది. ప్రశాంత్ నగర్‌కు చెందిన ముద్రబోయిన సుబ్బారావు కేటిపిఎస్ ఐదవ దశలో ఆర్టిజన్ ఫోర్త్ గ్రేడ్ కార్మికుడిగా పని చేస్తున్నాడు. తొమ్మిదవ యూనిట్ టర్బైన్‌లో మేయింటెన్స్‌లో విధులు నిర్వహించే క్రమంలో కెమికల్ సిలిండర్ వాల్వ్ ఒక్కసారిగా ఊడిపోయి ప్రమాదం సంభవించింది. దీనితో తీవ్ర గాయాలపాలైన సుబ్బారావును హుటాహుటిన సింగరేణి ఆసుపత్రికి తరలించారు. చికిత్స అందిస్తుండగా ఆరోగ్య పరిస్థితి విషమించి మృతి చెందాడు.

**కోటి ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలి...**

మృతి చెందిన కార్మికుడి కుటుంబానికి కోటి ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని ఏఐటియుసి ఆర్టిజన్ విభాగం స్టేట్ జనరల్ సెక్రటరి శంకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# పురాతన భవనాలను ఖాళీ చేయాలి

**ప్రజాపక్షం/ పాల్వంచ :** పాల్వంచ పట్టణంలోని అతి పురాతన, శిథిలావస్థలో ఉన్నటువంటి భవనాలలో నివసించే వారు వెంటనే ఖాళీ చేయాలని లేదా మరమ్మత్తులు చేయించుకోవాలని కార్పోరేషన్ కమీషనర్ కే. సుజాత శుక్రవారం ఇక ప్రకటనలో ఆదేశించారు. వర్షాకాలం నేపద్యంలో ముందస్తుగా తెలిపామన్నారు. లేని యెడల పురపాలక చట్టం 2019 ప్రకారం కఠిన చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు.

# నారాయణ విద్యాసంస్థలను సీజ్ చేయాలి



**-డిఈవో చాంబర్ ఎదుట ఎఐఎస్ఎఫ్ ధర్నా**

ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ : అనుమతులు లేకున్నా ఉన్నట్లు చూపిస్తూ అధికారులను తప్పుదోవ పట్టిస్తున్న నారాయణ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఇటికాల రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఎఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖాధికారి సత్యనారాయణ చాంబర్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం డిఈవో కార్యాలయ సూప రింటెండెంట్‌కు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఇటికాల రామకృష్ణ మాట్లాడుతూ ఖమ్మం నగరంలోని జమ్మిబండ ఏరియాలో నడుస్తున్న నారాయణ పాఠశాలలో ఫైర్ సేఫ్టీ, శానిటరీ, క్రీడా మైదా నాలు వంటి సౌకర్యాలు లేకుండానే పాఠశాల నిర్వహణకు రెన్యువల్ పర్మిషన్ పొందారన్నారు. ఇది విద్యాశాఖ నియమ నిబంధనలకు విరు ద్ధంగా ఉన్నాయన్నారు. తప్పని సరిగా ఫైర్ సేఫ్టీ ఆ భవనంలో ఉంటేనే అనుమతి ఇవ్వాలని లేకుండా ఎలా ఇచ్చారని వారు అధికారులను ప్రశ్నించారు. పారిశుధ్యానికి సంబంధించి, మున్సిపల్ అధికారుల నుంచి ఎటువంటి అనుమతులు పొందలేదన్నారు. విద్యార్థులను ఆడిం చుటకు క్రీడా మైదానం లేదన్నారు. జిల్లా అధికారులు తక్షణమే తని ఖీలు నిర్వహించి స్కూల్ రెన్యువల్ పర్మిషన్ రద్దు చేయాలన్నారు. అదే విధంగా కవిరాజ్ నగర్‌లో నడుస్తున్న మరో నారాయణ పాఠశాలలో క్రీడా మైదానం లేకుండానే అనుమతులు పొందారన్నారు.ఈ పాఠశాల కూడా విద్యాశాఖ నియమ, నిబంధనలకు విరుద్ధంగా ఉందన్నారు. ఫైర్ సేఫ్టీ, శానిటరీ అనుమతులు లేకుండానే పాఠశాలలు నిర్వహిస్తు న్నారన్నారు. ఇక్కడ కూడా తనిఖీలు నిర్వహించి అనుమతులు రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ రెండు పాఠశాలలకు సంబం ధించి బుక్స్ గోడౌన్ ఏర్పాటు చేసి పుస్తకాలు, యూనిఫాం, షూ, టై, బెల్ట్‌లు ఇంకా ఇతర వస్తువులు తమ పాఠశాలలో కొనుగోలు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులను ఆదేశిస్తూ అధిక ధరలకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారన్నారు. ఇటీవల అధికారులు గోడౌన్స్ సీజ్ చేసిన మరల దొడ్డి దారిన విక్రయాలు జరుపుతున్న విద్యాశాఖాధికా రులు చోద్యం చూస్తున్నారన్నారు. వెంటనే నారాయణ విద్యా సంస్థల అనుమతులను రద్దు చేసి యజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాల న్నారు. లేని యెడల ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ప్రత్యక్ష ఆందోళన నిర్వ హిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మడు పల్లి లక్ష్మణ్, జిల్లా సహాయ కార్యదర్శి శివనాయక్, వంశీ, మనోజ్, పవన్, గోపి, రాహుల్, లక్ష్మణ్, సాయి, నరేందర్, మహేష్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# వనం లక్ష్మమ్మకు టియుడబ్ల్యూజె నేతల నివాళి

**-ఐజెయు జిల్లా అధ్యక్షులు వనంకు పలువురి పరామర్శ**



ప్రజాపక్షం/ఖమ్మం : ఇటీవల మరణించిన వనం లక్ష్మమ్మకు టియుడబ్ల్యూజె (ఐజె యు) నేతలు ఘనంగా నివాళులర్పించారు. టియుడబ్ల్యూజె (ఐజెయు) జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు మాతృమూర్తి వనం లక్ష్మమ్మ ఈనెల 22న అనారోగ్యంతో నల్ల గొండలో మరణించారు. శుక్రవారం ఖమ్మంలోని వనం వెంకటేశ్వర్లు ఇంటికి వెళ్లి లక్ష్మమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజె (ఐ జెయు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రాంనారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాటేటి వేణుగో పాల్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సామినేని మురారి, సీనియర్ జర్నలిస్టు, ఆంధ్రజ్యోతి బ్యూరో ఇంచార్జి నెలకొల మెంక్కటావు, జర్నలిస్టు హౌజింగ్ సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు, ఎల్రక్ట్రా నిక్ మీడియా జిల్లా ఉపాధ్యక్షులు మామిడాల భూపాల్, ఐజెయు నగర కమిటీ అధ్యక్ష, కార్యద ర్శులు మైసా పాపారావు, చెరుకుపల్లి శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు ఎస్‌కె మొయిద్దీన్, వీడియో జర్నలిస్టు అసోసియేషన్ నాయకులు ఆలస్యం అప్పారావు, యూనియన్‌జిల్లా నాయకులు తాళ్లూరి మురళీకృష్ణ, పసుపులేటి సత్యనారాయణ, మహేందర్, జనార్ధనాచారి, నామ పురు షోత్తం, రమేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నవజాత శిశు సంరక్షణ సేవలు

ప్రజాపక్షం/పెనుబల్లి: నూతనంగా బాధ్యతలు స్వీకరించిన 108,102 సేవలలో నియోటనల్ అంబులెన్స్ సేవలు పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులోకి వచ్చాయి. ఖమ్మం జిల్లా ప్రోగ్రాం మేనేజర్ శివకుమార్ పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రిని శుక్రవారం సందర్శించారు. పెను బల్లి సీ హెచ్ సీ వైద్యశాలను సందర్శించి 108, 102 నూతనంగా ఆవిష్కరించబడిన నియోనే టల్ అంబులెన్స్ సేవలు అందులో ఉన్న పరికరాలు, మానిటర్, వెంటిలేటర్, సిరింజ్ పంపు, ఇంకుబేటర్ గురించి హాస్పటల్ సిబ్బందికి వివరించారు. ప్రసవానంతరం నవజాత శిశువుల్లో వచ్చే వివిధ అనారోగ్య సమస్యలను నివారించుటకు నవజాత శిశు సంరక్షణ కేంద్రం అంబు లెన్స్ ని (108) ,(8341800799) ఉపయోగించుకోవాలని ఈ సందర్భంగా అన్ని ప్రాథమిక కేంద్రాలలో, సిహెచ్ సీ ల్లో అవగాహన సదస్సులను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మేనేజర్ దుర్గా ప్రసాద్, నియోనాటల్ సిబ్బంది శ్రీనివాస్, సీతారాం, రమేష్, సైదా, సూపరిం డెంట్ డాక్టర్ కిరణ్ కుమార్, డాక్టర్ స్రవంతి, హెడ్ నర్సు సుధారాణి, ఆస్పత్రి సిబ్బంది తదిత రులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా ఇసుక కేటాయించాలి




**-స్వశక్తి మహిళా సంఘాలకు ఇసుక రీచ్‌ల నిర్వహణ**
**-ప్రతి ట్రాక్టర్ ఇసుకకు రూ.200 చెల్లించాలి**
**-ఇసుక సరఫరాపై సమీక్షించిన అదనపు కలెక్టర్**

ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ : పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మా ణానికి అవసరమైన ఇసుక కేటాయించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీని వాసరెడ్డి తెలిపారు. అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి శుక్రవారం కలెక్ట రేట్ సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుక సరఫరాపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక సమస్య రాకుండా మండలాల వారీగా ఎక్కడి నుంచి ఇసుక తీసుకో వాలో ప్రభుత్వం నిర్ణయించి ఇసుక రీచ్‌లను కేటాయించిందన్నారు. మండలాల్లో ఎక్కడైనా ఇసుక తరలించే పాయింట్ అందుబాటులో ఉంటే ఆ వివరాలను తహసీల్దార్ అందించాలని అదనపు కలెక్టర్ సూచించారు. ప్రతి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారునికి హౌజింగ్ శాఖ ఏఈ నుంచి ఏ సమయంలో ఎన్ని ట్రాక్టర్ల ఇసుక అవసరం ఉంటుందో వివ రాలతో లేఖ అందించాలన్నారు. ఏఈ అందించిన లేఖ ఆధారంగా తహ సీల్దార్ కూపన్ జారీ చేస్తారని కూపన్‌తో మూడు రోజులు సంబంధిత మండలానికి కేటాయించిన ఇసుక రీచ్ నుంచి ఇసుక తెచ్చుకోవాల్సి ఉంటుందన్నారు. పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో అవసరమైన వాహనాలు అందుబాటులో ఉంటాయని, స్వశక్తి మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఇసుక రీచ్‌లు నిర్వహిస్తున్నామని, ప్రతి ట్రాక్టర్ లోడు ఇసుకకు రూ. 200 తహసీల్దార్ కార్యాలయం వద్ద చెల్లించాల్సి ఉంటుం దన్నారు. ఉదయం ఆరు గంటల నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు మాత్రమే ఇసుక రీచ్‌ల నుంచి ఇసుక తరలించాల్సి ఉంటుందన్నారు. ఇసుక కేటాయింపుపై అధికారులకు ఉన్న పలు సందేహాలను అదనపు కలెక్టర్ నివృత్తి చేశారు.

**విపత్తు నిర్వహణకు అవసరమైన సామగ్రి ఏర్పాటు...**

విపత్తు నిర్వహణ కోసం అవసరమైన పరికరాలు అందుబాటులో పెట్టేం దుకు చర్యలు తీసుకుంటున్నామని అదనపు కలెక్టర్ తెలిపారు. టార్చ్ లైట్, లైఫ్ జాకెట్, స్పీకర్ మైక్ సెట్స్, బోట్లు, జిప్ కవర్, గజఈతగాళ్లకు ఎంత వరకు అందుబాటులో ఉన్నాయో పరిశీలించాలన్నారు. ప్రతి 15 రోజులకు ఒకసారి మండల స్థాయిలో విపత్తు నిర్వహణ కమిటీ సమా వేశాలు నిర్వహించాలన్నారు. ఆపదమిత్ర, గజ ఈతగాళ్లతో రెగ్యులర్‌గా టచ్‌లో ఉండాలన్నారు. ఖమ్మం జిల్లాలో 24 సభ్యులతో కూడిన ఎన్‌డి ఆర్ఎఫ్, 24 సభ్యులతో కూడిన ఎస్‌డిఆర్ఎఫ్ బృందాలను స్టేషన్ చేసి పెట్టామన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డివో సన్యాసయ్య, హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత, జిల్లా మైనింగ్ అధికారిణి సాయినాథ్, ఆర్డీవోలు నర్సింహారావు, రాజేందర్, డిఎల్‌పివో రాంబాబు, తహసీల్దార్లు, ఎంపిడివోలు, ఎంపివోలు, హౌజింగ్ ఏఈలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జీవన్‌బాబుకు సిపిఐ నేతల నివాళి



ప్రజాపక్షం/ఖమ్మం రూరల్ : తీవ్ర అనా రోగ్యంతో మృతి చెందిన నారపాటి జీవన్ బాబు (58)కు సిపిఐ నేతలు నివాళులర్పిం చారు. గుండెపోటుతో జీవన్‌బాబు మృతి చెందిన విషయం తెలుసుకుని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంత రావు, జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ , రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి తదితరులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు. జలగం నగర్‌లో నివాసం ఉండే జీవన్‌బాబు మత్స్య శాఖలో ఉద్యోగిగా పని చేస్తున్నారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

# జులై 9న దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి



ప్రజాపక్షం/ఖమ్మం : జులై తొమ్మిదిన దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని అఖిల పక్ష, కార్మిక, రైతు, వ్యవసాయ, కార్మిక సంఘాల నేతలు విజ్ఞప్తి చేశారు. సమ్మె జయప్రదం కోరుతూ స్థానిక మంచి కంటి భవన్‌లో రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ సంఘాల నేతలు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అప్రకటిత ఎమర్జెన్సీని అమలు చేస్తుందని నాయకులు ఆరోపించారు. జులై తొమ్మి దిన జరిగే గ్రామీణ బంద్ సార్వత్రిక సమ్మెకు ప్రజలు పెద్ద ఎత్తున మద్దతు తెలిపి జయప్రదం చేయాలని వారు కోరారు. సమ్మెకు సంబంధించి అనుసరించాల్సిన వ్యూహాంపై చర్చించారు. ఈ సమావేశంలో కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు శింగు నర్సింహారావు, దొండపాటి రమేష్, తాటి వెంకటేశ్వరరావు, తోట రామాంజనేయులు, మందడపు సాయిబాబు, కళ్యాణం వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు కోసం మహిళ ఆత్మహత్యాయత్నం

**108లో ఆసుపత్రికి తరలింపు**



ప్రజాపక్షం/వైరా: ఇందిరమ్మ ఇళ్లు ఎంపిక ఓ మహిళ ప్రాణాల మీదకు తెచ్చుకొని ఆత్మహత్య యత్నానికి పాల్పడిన సంఘటన వైరా మున్సిపాలిటీ పరిధిలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే వైరా మున్సిపాలిటీ పరిధిలోని పదో వార్డు గండగలపాడులో కొనకళ్ల ఉషారాణి అనే మహిళ తనకి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కావాలని ఓ కాంగ్రెస్ నాయకుడు వద్దకు వెళితే నీకు ఇళ్లు ఇవ్వడం రాదంటూ తనను దూషించాడని మనోవేదనతో కాలం చెల్లిన మందులు టాబ్లెట్స్ మింగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు గ్రామస్థులు కొనకళ్ల ఉషారాణిని వైరా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు చికిత్స అందించి మెరుగైన వైద్యసేవల కోసం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బాధ్యత మహిళా కనకళ్ల ఉషారాణి తెలిపిన వివరాల ప్రకారం గత కొన్ని సంవత్సరాల నుండి గ్రామంలోనే ఉంటున్నానని తనకు ఉండటానికి ఇల్లు లేదు. అద్దెకు రేకుల ఇంట్లో ఉంటున్నానని ఈ క్రమంలో ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక కార్యక్రమం జరుగుతుంది. గ్రామానికి చెందిన ఓ కాంగ్రెస్ నాయకుని ఇంటికి వెళ్లి తనకు ఇళ్లు కావాలని అడిగానని ఆ నాయకుడు నాపై దూషించి నీకెందుకు ఇళ్లు ఇవ్వాలి, నీకు ఇళ్లు రాదు మాకు నచ్చిన వారికి ఇస్తానని దూషించడంతో మనస్థాపానికి గురై మందులు మింగడం జరిగిందని ఆమె తెలిపింది. గ్రామంలో 64 మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులుగా అర్హులుగా ఉన్నట్లు గుర్తించారు. అందులో ఇందిరమ్మ కమిటీ సభ్యులు వారికి నచ్చిన విధంగా 30 మందిని ఎంపిక చేసి అధికారులకు పంపించడం జరిగింది. వాటిలో 20 మందిని అధికారులు ఫైనల్ చేయడం జరిగింది. మహిళ ఆత్మహత్య ఎత్తడానికి ప్రయత్నించిన సంఘటనతో గండగపాడు గ్రామానికి చెందిన ప్రజలు వైరా మున్సిపాలిటీ వద్ద ఆందోళన చేపట్టి నిజమైన అర్హులకు ఇళ్లు ఇవ్వాలని వినతిపత్రం అందించారు.

# ఎమ్మెల్యే కోరం విస్తృత పర్యటన



ప్రజాపక్షం/ఇల్లెందు: మండలంలోని పలు గ్రామాల్లో ఎమ్మెల్యే కోరం కనకయ్య శుక్ర వారం పర్యటించారు. ఇటీవల మర్రిగూడెం గ్రామపంచాయతీ ఎల్లాపురం గ్రామంలో విద్యుద్ఘాతానికి గురై మృతిచెందిన ఏనుగు నర్సయ్య, ప్రవీణ్ కుటుంబాన్ని ఎమ్మెల్యే కోరం పరామర్శించి రూ.10వేలు ఆర్థిక సాయం అందించి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. మండలంలోని తుంటబాల తండాకు చెందిన అజ్మీరా అర్చన ఆకస్మికంగా మృతిచెందడంతో వారి భౌతికకాయాన్ని సంద ర్శించి రూ.5వేలు ఆర్థికసాయం అందించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. మండలంలోని రేపల్లెవాడకు చెందిన వాంకడోత్ సోని ఇటీవల మరణించిన నేపథ్యంలో దశదినకర్మలో పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ పర్యటనలో ఎఎంసీ ఛైర్మన్ బాణోత్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.